# – "మృత్యుచ్ఛాయ" –

రేప్పొద్దున.... తెల్లారేసరికి... వాడి జాతకమంతా అందాలి. ఎలాగా రాత్రికి వాడికూడా ఆ పరిశువ్వం దగ్గరకు వెళతాడు. అదేమంటే.... జాగ్రత్తపాము.... మంచిదేనా? కోరలు తియ్యలేదు కదా? పిల్లపాము కాదుకదా?" గుసగుసగా అడిగాడు గోపాలరావు పాములవాణ్ణి. అతగాడి చేతిలోని పచ్చనోటు.... చిరుగాలికి నాగుపాములాగా బుసబుసమంటున్నది.

పాములవాళ్ళ వీరిగాడు బుర్రగిరగిర ఆడించాడు.

"తమరికెందుకు బాబూ? వెంకటాద్రి బాబుతో వంటరావడం అలవ్యం. బుట్టలోంచి పామును వదిలేస్తాను. ఇందాకే పట్టానుదాన్ని. మంచి వయసులోవుంది. కోడెనాగు. నా మాటనమ్మండి. కోరలు పీకటం అప్పుడేనా? అసలింక తమరు హాయిగా నిద్రపోండి ఇంటికెళ్ళి. తెల్లారేసరికి వెంకటాద్రిబాబు పాముకరిచి చచ్చాడని ఊరంతా గగ్గోలెత్తిపోతుంటే అప్పుడు చూడండి నన్ను." నోటు, బట్టలాటి కలపాగలో దాచుకుంటూ అన్నాడు వీరిగాడు.

చుట్టూరా చీకటి అవరించుకుంటోంది. ఊరికి పెడలగా ఉన్న చిట్టడివిలోనుంచి నడిచి వస్తున్నారిద్దరూ. పొలిమేరలోకి రాగానే గోపాలరావు మెల్లిగా అన్నాడు– "వీరిగా! నువ్వొక్కడివే అగు. మనిద్దరం కలిసి ఊళ్ళోకి వెళ్ళటం అంత బాగుండదు మనట్లా చేలకడ్డంపడి వెళ్ళు. నేనిట్లా బాటవెంట వెళతాను."

"అట్లాగే!"

"ఇదుగో చూడు ... పని సక్రమంగా నెరవేరిందో మరోనోటుకూడా నీదే!"

మరోమారు వీరిగాణ్ణి రహస్యంగా హెచ్చరించి బాటెంటబడి నడిచాడు గోపాలరావు. వీరిగాడు చేలవేపు వెళ్ళిపోయాడు. గోపాలరావు ఎంతవడిగా నడుస్తున్నాడో.... అతగాడి ఆలోచనలు కూడా అంత దూకుడుగానూ సాగుతున్నాయి. వెంకటాద్రి తెల్లారేసరికిచస్తాడు కత్తో, కర్రో ఉపయోగించి .... హత్య చేయిస్తే.... అది రట్టయి.... కేసులు గొడవలు, నానా యాతనవుతుంది. పాములు పట్టే వీరిగాడికి, పాములు పట్టడం పుట్టుకతో వచ్చిన విద్య.... వాడు ఎలాటిపామునైనా పట్టగలడు .... వాటిని ఒక్కోసారి పట్నం తీసికెళ్ళి....ఏవో మందులకంపెనీలకు అమ్ముతున్నాడీ మధ్య.... చచ్చిన పాముల చర్మం తీసి అమ్ముతుంటాడు అప్పుడప్పుడూ.

మొన్ననోసారి....ఎవరో పెద్దడాక్టరు ....సిటీలో .... ఏదో పరిశోధన కోసం నాగుపాములు కావాలన్నారట. నాలుగు రోజుల్లో నాలుగు పాముల్ని పట్టి ఇచ్చి, రెండువందల రూపాయలు జేబులో వేసుక వచ్చాడు. ఆ సంగతి ఊరందరికీ తెలుసు. అంచేత వాడిదగ్గర ఒక్కసారిగా అంత డబ్బెట్లా వచ్చిందన్న అనుమానమూ ఎవరికీ కలగదు

అదృష్టవశాత్తూ, ఈ రోజు మధ్యాహ్నం వాడు పెద్ద నాగుపామును పట్టిన సంగతి ఇంకా ఎవరికీ తెలియలేదు. తనకు తప్ప. అదయినా త్రోవలో వాడే అనటంవల్ల. ఆ క్షణంలో తన బుర్రలో తటుక్కున వెంకటాద్రి మెదిలాడు. అవును....శాశ్వతంగా వెంకటాద్రి పీడ తను వదిలించుకోవాలంటే ఇంతకు మించిన మార్గం మరొకటి లేదు....

అసలు వెంకటాద్రి బ్రతికుండగా తనకు పంచాయతీ బోర్డు ప్రెసిడెంటు గిరి రాదు.... అతగాడిలో ఏం శక్తివుందో... జనం గంగవెర్రులెత్తినట్లు ఓటేసారు. తన భయానికి.... "ఏకే ఇస్తాం.." అంటారేగాని.... అది పెదవుల మీదినవ్వుకే పరిమితం ప్రతిసారి ఎన్నికలో తెలుస్తోనే వుంది....

విశాలి! తనకంటే ఆస్తిలో, అంతస్తులో, కులంలో కూడా వెంకటాద్రి తక్కువవాడే! కాని జనానికి అదేం మోజో.... ....

జనం మోజు ఎలా తగలడ్డా తనింతగా బాధపడేవాడు కాదు.... తన మేనమామ కూతురు ... దుర్గ .... పుట్టినప్పుడే తనకు "భార్య" అని అంటూ అంటూంటే....పుసుక్కున .... వెంకటాద్రిమీద మోజుపడింది. ఎవరెన్ని ఆటంకాలు పెట్టినా.... చివరకు తల్లీ తండ్రి నచ్చచెప్పినా, తిట్టినా .... కొట్టబోయినా ... నిరసించిపారేసి, ఓ రాత్రికి రాత్రే ఇంటికి చేరిపోయింది.

ఆ మధ్య కూడా మర్యాదగా వెంకటాద్రితో అంతక్రితం చెప్పివున్నాడుతను... "వెంకటాద్రీ! అది నాక్కాబోయే భార్య ....నువ్విలా దాన్ని పక్క మార్గాలకు లాగటం బాగాలేదు.." అని వెంకటాద్రి నవ్వాడు. "చూడు గోపాలం! ఇతరుల సొమ్ము కాజేయాలనే తత్వంకాదు నాది.. కాని ఓ ఆడపిల్ల తనంత తానుగా.... నిన్నుకాదని మరొకర్ని పెళ్ళాడతాను.... అని కాళ్ళకు చుట్టుకుంటే....చులకన చేసేంత ధైర్యంలేదు నాకు.."

"అవును నువ్వే దానికి పెడిన బుద్ధులు నేర్పావు"

"ఎట్లా అనుకున్నా సరే! ....ఇప్పుడయినా మించిపోయిందిలేదు.. దుర్గ ఇష్టపడితే... నీకు నేను అప్పగిస్తాను. పెళ్ళి పెద్దరికం వహించడానికికూడాను!" అనేసి వెళ్ళిపోయాడు.

నవని నిర్మలప్రభావతి

దుర్గ ఇష్టపడితే.... ఇకదిక్కేముంది? అత్తమామ, తనూ.... తనకళ్లీ ... అంతా వస్తుంటారు., దుర్గను కట్టుదిట్టంచేసిం వారం రోజుల్లో ముహూర్తం పెట్టి చెయ్యాలని.... తను పురోహితుడి దగ్గ రకు వెళ్లాడు కొడుగూరికి .... ముహూ ర్తం కోసం! కాని ఆ రాత్రి దుర్గ ఎట్లా వెళ్ళిందో, ఇందరికళ్ళుగప్పి వెంక టాద్రి ఇంటికి చేరింది వెంకటాద్రి పెళ్ళాడేశాడు.. మొదటిరాత్రి కూడా వెళ్ళి పోయింది!

ఆ వెంకటాద్రి అంటే తనకిక కోపం గాక ఏముంటుంది? పగగాక, ప్రేమ వస్తుందా?

దుర్గ మహా గడసరి, తనపెళ్ళి గొడవ కాస్త సర్దుకున్నాక స్వయంగా తనిం టికి వచ్చింది..

"బావా! జరిగిందేదో జరిగిపోయింది. వీటో అట్టువులాటిదాన్ని.... బంధుత్వాలు తెంపుకున్నా, స్నేహితంగా వుందాం!" అంది.... అప్పుడప్పుడే తనూ, వెంక టాద్రికి పంచాయతి బోర్డు ప్రెసిడెంటు పదవికి పోటీ ప్రారంభమౌతోంది.

"రావే దుర్గా!" అంది తల్లి.. తను ఒళ్ళుమండిపోయింది.

బంధుత్వాలూ ఒద్దు. స్నేహాలూవద్దు, అసలు అడదానివి నీకెప్పేం తలాతోకేమిటి?" అని కసిరి పంపేశాడు.

దుర్గ చిన్నబుచ్చుకోలేదు. ఓ విధంగా "నేనింత మనకార్యం చేసాను చూడు, ఎక్కోరినవాణ్ణి పెళ్ళాడాను!" అని తనని ఎదేవా చేయటానికి వచ్చినట్టనిపించింది. ఆమెనిర్లక్ష్యంగా వెళ్ళిపోతుంటే

ఇకరేపు చూడాలిదానిమొహం తనూ వెళ్ళి తెగటాదారుస్తాను. కక్కా ఏడుపులు ఏడుస్తాడు.

ఈ మధ్యేమంచంలో పడినఅమ్మ.... అత్తమామా తనని, కోడల్నిసాధించటం మాత్రం మానలేదు.; దుర్గ వెంకటాద్రిని పెళ్ళాడాక, అర్నెల్లు తిరక్కుండాపంతం కొద్దీ తనూ కమలను పెళ్ళాడేశాడు, కానీ కట్నం తక్కువ అయినా పల్లె

టూరి పేదఇంటి పిల్లయినా ముణిగి పోయింతేదని,

అందాకా దాటుమాటుగా దుర్గను తిట్టి పోస్తున్న అమ్మ అదేంఖర్మో అప్ప మాటా కమలనూ, దుర్గనూ పోటీపెట్టడం సాగించింది.

"దాపెపెటక అట్లా జరిగిందిగాని మా దుర్గే ఈ ఇంటికోడలుగా వచ్చివుంటే ఈ పనిఇట్లాచేసేదా? ఆపనిఅట్లా చేసేదా? నా మాట జవదాటేదా?" అంటూ కమల చేసె ప్రతిపనిలో తప్పులు ఎత్తిచూపటం, తప్పులు లేకున్నా తప్పులుపట్టడం ఎక్కువై పోయింది.

ఒకటి రెండేళ్లు కమలకూడా చాలా ఓర్పుగా నోరు మెదపకుండా వుంది. తర్వాతఆమెలో ఓర్పుక్షీణించింది.

"పెళ్ళి ఆ దుర్గ దగ్గరే వుండండి- మాకు మీ పీడావదిలిపోతుంది" అంటూ నో "నా చేతనైనట్టు చేసుకుంటాను ఏ పనైనా! మీరెవరు నన్ను దిద్దటానికి?" అనో ఎదురుతిరిగి దులిపివెయ్యటం మొదలెట్టింది

దాంతో మూతిబిగి పులా, అలకలూ రాద్ధాంతాలూ, ఇల్లో నరకంగా మారిపో యింది తనకు. వినావికి అత మామా దుర్గతోపోటీ పెడుతుంటే తనకేచికాకుగా వుంది. మరికమల ఎంతటని ఓర్చుకుం టుంది? ఇకకోడలు తనచెయ్యి దాటిపో యిందని తెలుసుకోగానే అమ్మ.... ఇక కొడుకుతరతం పట్టేస్తోంది....

"ఆ రాజకీయాలు నీ కెందుకురా గోపాలం? ఈ పార్టీపాటూ మనకెందు కురా? అసలు ఎవడు ప్రెసిడెంటయితే ఏం పోతుందిరా?

నీకంటే వెంకటాద్రే తెలివిగల వాడనిపి స్తోంది వాడుగెలవటం చూస్తుంటే ...."

ఇకతను పెద్దపెద్దతిట్లు తిట్టటంవరకూ వచ్చింది. అంతటితో గాని ఆమె నోరు మూతపడేదికాదు. అర్నెల్లక్రితం కాటో అహఠాత్తుగా పక్షవాతంవచ్చి మంచం లో పడిపోయింది.

"కని విరగడైంది. వేళకింత తిండి పెడతాను. ఇక నా వెంటా వెనకా తిరు గుతూ పొడిచితియ్యదు!" అన్నది కమల

పెదగానే

"వచ్చినా ఏడవను!" అన్నాడతను అక్కసుగా.

అయినా ఆమెనోరు పూరుకోవటం లేదు. ఆ గదిలో ఎదిపి అరిచి లే- "ఎవరూ! కమలా! పొయ్యిదగ్గర పొణ కాగ్ర తచేగా నీ లితిర దోసుండేమో కుంది! గోపాలం! పూళ్ళోవిశేషాలేమిటి? ఇలాఇంకా యావపడుతూనే వుంది

-నీ కెందుకవన్నీ కృష్ణారామా అను కో!" అంటాడు తను విసురుగా!

"మీ కెందుకు పెత్తనం చచ్చేదాకా సాధించేలా వున్నావు!" అంటుంది కమల

ఈ మధ్య తాను ప్రెసిడెంటునైతే ఆమెను ... కాపుండువన్న పూహతరచూ కలుగు తోంది.

"ఈ ముసిల్దివచ్చిందేమో చూస్తాను" అంటుంటాడు తరచూ తను

వెంకటాద్రిలానే అమ్మ కూడాతను ఎంతగానో కోరు అయితేఅతి ... కంగా దువన్నదే ...

"బావా! బావా!"

ఉలిక్కిపడి తలెత్తి చూశాడు ఆలోచ నలు ఎక్కడికక్కడ ఎగిరిపోయాయి గోపాలరావుకు

వెంకటాద్రి ఇల్లు దాటుతున్నారు. దుర్గ వాకిట్లో నిల్చుని పిలుస్తోంది.

"ఏం ఎందుకూ?" కటువుగా అడి గాడు చిన్నగా నడుస్తూనే.

"అయినగాని కనిపించారా? మధ్యా హ్నమనగ వెళ్ళి పెళ్ళారు ఇందాకా రాలేదు.... మువ్వు మా చేనుమీదుగానేగా వస్తూంటా!" ఆమె కంఠంలో ఆతురత గోపాలరావు మనసులో ఆనందం .... "ఇక వస్తాడులే నీ మొగుడు వచ్చి రాత్రికి కుప్పం దగ్గరకు వెళతాడు. ఇక తిరిగిరాడు! రేపు చూసాను నీ మొహం పసిమారీ అప్పుడప్పుడూ వన్ను పరి హసిస్తున్నావు కదూ కావాలి. రేపు నేనే నీ దగ్గరకు వచ్చి ఓదారుస్తాను....." అతగాడి మనసు కసిగా అంది..

"ఏం బావా? కనిపించలేదా? ఏకంగా

కుప్పందగ్గరికి వెళ్ళారో ఏమిటో.. ఒక్క దాగా లేచిపో అన్నారు వర్షాహ్నం"

అవాళ చెప్పకుండా వెళ్ళిపోయాడు. ఇలాంటి సన్నివేశాలు ఆ దంపతుల మధ్య మామూలే కాబట్టి..దుర్గ ఏమీ అనుకోలేదు."పిచ్చివాడు! ఇంకా కోపం తగ్గలేదు." అని మాత్రం అనుకుంటుంటుంది తరచూ!

గదిలోకి మెల్లిగా.. పిల్లిలా వెళ్ళి, కండువా తీసి కొయ్య స్టాండుకు పెట్టిన వేళాడు గోపాలరావు.

ఆ కాలిపోట అలికిడికి తల్లి .. తట్టి లేపినట్లు "ఎవరూ! గోపాలమేనా! ఇంత పొద్దుపోయేవరకూ ఎక్కడ ఏం చేస్తున్నావురా!" అంది.

"........వ్వు! నీకింకా చావురాలేదే అమ్మా! మనసులో అనుకొనే మాట అప్రయత్నంగా పైకి అనేశాడు..

ఆమె త్రుళ్ళిపడ్డట్లు చూసింది...

నమ్మిందిలేరా నాయనా! చావు తన్నుకు రావాలా? మనం పిలిస్తే వస్తుందా! ఆ పిలుపు వచ్చేక మనవ్వరం మనం ఒక్కక్షణం వుండము." ఆమె వణుకు ప్రారంభించింది.

"..ఆ మంచిక్షణం ఎప్పుడో తెలిస్తే బావుండు" విసురుగా ఇంట్లోకి వెళ్ళిపోయాడు...

ఆ రాత్రంతా అతగాడికి నిద్ర సరిగా పట్టలేదు.

వెంకటాద్రి మరణం. ఆ తర్వాత తను కోర్టు లేకుండా చ్రాసిదెబ్బ కావటం .... దుర్గమ్మ తన ఔదార్యం ఆ క్షణంలో "చూశావా! ఏం దాచుకుందామని వచ్చా కాదని వెళ్ళావు!" అన్నట్లుగా వుంటాయి తన చూపులు! "ఏమైనా ఏదో వయసు చాపల్యంతో ఇలా చేశాడు!" అన్నట్లు దుర్గ చూపుల్లో పశ్చాత్తాపం....

రంగురంగుల కలలు. మధ్య మధ్య కలత నిద్ర.

గోంగోంగా అరుపులు .... త్రుళ్ళిపడట్లు మంచం మీదినుంచి లేచాడు గోపాలరావు పూర్తి కలవరంగా లేదు. వెంకటాద్రి పాముకరచి .... పరి మూగా తలో .... కుప్పందగ్గర .... విరుచుకుపోయున్నాడు కాబోలు .... వాళ్ళు పాలేర్లు చూసి..గోంగోంగా పరుగెత్తుకు వస్తుంటారు.

ఒక్క పరుగున బయటకు వచ్చాడు.

ఎక్కడా ఏ సవ్వడి లేదు. కేవలం మాత్రం ఎప్పటిలాగే చెదురుగా పడివున్నాయి కుంద. వైద్యుగారు వగలు పోతూ హెచ్చరిస్తూ లేకపోతే పెద్ద గడ్డి రాసులు కనిపిస్తూ కావాలని పగ గొట్టేటట్లు పెద్దగా సంతాపించి చెబుతున్నాడు.

"పిచ్చిగోల! ఏమిటా కేకలు!" అనవసరంగా ముందుకువచ్చిన చీకటిలో ఇద్దరికీ లేపాడు. తను వూహించిన గోల కాకపోయిన కిరికిరిగానూ వుంది. గబగబ గదిలోకి వెళ్ళి కండువా తీసుకున్నాడు. ఈ ముసలామె ఇంకా చావలేదు కాబోలు! అనవసరంగా తల్లిని తిట్టుకున్నాడు.

గదిలోంచి బయటకు రాబోతూ క్షణంసేపు ఆశ్చర్యంగా అక్కడే నిల్చుండిపోయాడు. చీమ చిటుక్కుమన్నా "ఎవర్రా అక్కడా!" అంటుండావిడ. అవతలేదేమిటావిపించింది.:

కొన్నే నిద్రపోయింది మహరాజు! లేకుంటే ఈ పేపటికి వగపింది కుంద నగిలి పండకు మంచంలో పడుండే యధా శక్తి గింజాకునేది!" అనుకున్నాడు......


గది బయటకు వచ్చాడు.. తిరిగి చెప్పేందుకోసం గదిలో! వెళ్ళాడు. ఈ మారూ తల్లి కదలలేదు....

"కొంపదీసి ముసలి చావలేదు కదా!" ఎందుకో తక్కువ అనుమానం వచ్చింది. అప్రయత్నంగా తల్లి మంచం కేసి నడిచాడు....

కొద్దిగా నోరు తెరిచి వుంది . గాజు కళ్ళలో మసాపుల రెప్పల్లోకి పోయి వున్నాయి!

"షాక్" కొట్టినట్లయ్యింది గోపాలరావుకు. తల్లిమీద చెయ్యి వేశాడు.... మంచుముక్కలా వుంది.... "అమ్మా!" ఎందుకో హృదయపు లోతుల్లోంచివచ్చిం దా పిలుపు. సమాధానం రాలేదు. ఇక రాదని తేలిపోయింది....

ఇప్పుడు చచ్చిపోయింది .... ఎప్పుడు! బహుశా వెంకటాద్రి చావును గురించి తను కలలు కంటుండిన సమయంలో అయ్యుండవచ్చు..!



జి. పుల్లారెడ్డి
నేతి మిఠాయి వ్యాపారము
రుచికరము - ఆరోగ్యకరము
కర్నూలు, హైదరాబాదు
ఫోన్ : 288 ఫోన్ : 4?606
పోస్టు పార్సిలు ద్వారా మిఠాయి పంపబడును.

Phone 77759

**Sree Rajeswari Traders**

Distributors for : C I B A Agrochemicals

Gopalareddy Road, VIJAYAWADA-2

మృత్యుచ్ఛాయ గదిఅంతా ఆవరించుకొని వున్న అనిపించింది క్షణంలో ....

"....వస్తుందిలేదా నాయనా! దాన్ని తప్పించుకోలేం!" చిన్నరాత్రి ఆమె నివారంగా అన్నమాటలు లోపలున్నంది ప్రతిధ్వనిస్తున్నాయి..

మరణం ఇంత విచిత్రంగా వస్తుందా? వూహించనంతటి వేగంగా వస్తుందా?..

ఏదో నగ్నసత్యం అతగాడి హృదయంలోనుంచి జ్వాలలా పైకి తన్నింది.

ఏదో చెప్పటానికి పరుగెత్తుకువచ్చిన కమలం తత్తర పాటుతో చూసి నిర్ఘాంత పోయింది.....అనుక్షణం తాను కోరిన మృత్యువు. తీరా ఎదురయ్యేసరికి ఇద్దరి హృదయాలలోనూ .... తనమీద తనకే జుగుప్స కలిగింది

క్షణాలలో. గోపాలరావు తల్లి చనిపోయిందన్న వార్త ఊరంతా వ్యాపించిపోయింది. చిన్నా, పెద్దా, అంతా చూడటానికీ, గోపాలరావును విచారించటానికి రావటం మొదలెట్టారు..

తల్లి మరణం తెలుసుకున్న మరుక్షణంనుంచీ, గోపాలరావు అంతరాంతరాలలో జరుగుతున్న సంఘర్షణ .... ఆ భగవంతుడికే తెలుసు.

"....వీరిగాడు మర్చిపోయాడు.... పామును పడకుండావుంటే బావున్ను.. ఆ పాము వెంకటాద్రిని కరవకుండా వుంటే బావుణ్ణు..వెంకటాద్రి చావకూడదు. వెధవ ప్రెసిడెంటు గిరి.. అతగాడికైతే ఏం? నేనైతే ఏం? దుర్గ పాపం మనసుపడి చేసుకుంది.. వాళ్ళిద్దర్నీ విడదీసి నేను బావుకునేదేమిటీ.... అసలు అతగాడి చావు కోరేందుకు నేనెవర్ని? నా మృత్యువు ఏ క్షణంలో..ఏ రూపంలో వస్తుందో నాకు తెలుసా?"

అవే ఆలోచనలు .... పిచ్చివాడిలా తిరుగుతున్నాడు ఇల్లంతా. వచ్చిన వాళ్ళంతా గోపాలరావు తల్లి పోవటంతో పిచ్చివాడిలా అయిపోయాడంటున్నారు సానుభూతిగా.

అప్రయత్నంగా తలెత్తి చూసిన గోపాలరావుకు .... వాకిట్లో దృశ్యం కన్నులపండుగగా కనిపించింది. దుర్గ, వెంకటాద్రి వస్తున్నారు .... అతగాడు గుండెలనిండుగా గాలి పీల్చుకున్నాడు. హాయిగా నిట్టూర్చాడు. అతగాడి పెదవులమీదకు చిరునవ్వు వచ్చేసింది.

దుర్గ, వెంకటాద్రి క్షణకాలం నివ్వెరపోయారు. తాము ఓదార్చటం మాని అటువంటి గోపాలరావే తమకు ఎదురు రావటం ఆశ్చర్యమనిపించింది.

గోపాలరావు సంబాళించుకున్నాడు. దుర్గ, వెంకటాద్రి కొన్ని ఓదార్పు మాటలు చెప్పారు....

"ఎంత గండం తప్పిందో తెలుసా బావా! ఆయనకు ఇవాళ!" అంది దుర్గ హఠాత్తుగా..

"ఇప్పుడా గొడవెందుకులే దుర్గా!" అన్నారు వెంకటాద్రి..

"ఏమిటీ?" ఉత్సాహంగా అడిగాడు గోపాలరావు..

"కుప్పల దగ్గర పడుకొని రాత్రంతా నిద్రలేదుట.. ఆయనకు ఇందాక ఈ కబురు తెలిసి ఇక్కడకు రావాలని వస్తున్నారట ....బ్రోవలో నాలుగడుగుల పొడుగున్న నాగుపాము.. బుసలు కొడుతూ. కాటేసేంత దగ్గరగా సాగించటం.... సమయానికి ఈయన చేతిలో ముల్లుగర్ర వుండటం....దానికి ఆయువు మూడటం జరిగింది. లేకుంటే ,ఈ పాటికి నా బ్రతుకేమైపోయుండేదో!" దుర్గ భయంగా చేతులు గుండెమీద పెట్టుకుంది.

వెంకటాద్రి నవ్వాడు.. "ఊరికే మీరంతా కంగారు! కాలం రానిది పాము కరిచినా చావరు .... కాలం దగ్గరకొస్తే మీ అత్తలా....ఒక్క క్షణంలో.. ఏమైనా లేకుండానే చస్తాం.."

"బావుంది. మృత్యువన్నది నిజం వెంకటాద్రీ!" అతగాడి భుజం తడుతూ అనేకంగా అన్నాడు గోపాలరావు....అతగాడి మనస్సిప్పుడు హాయిగా, నిశ్చింతగా వుంది..

సరిగా తలెత్తి చూడనైనా చూడని బావ....తన తరవంక ఆప్యాయంగా చూడటం చూస్తుంటే ఆశ్చర్యమనిపించింది దుర్గకు..

వారంరోజుల తర్వాత.. చీకటిపడి..


నూతన సంవత్సర శుభాకాంక్షలు

ఫోన్ : 76162

శ్రీ దేవి ఆయిలు కంపెనీ

ఏలూరు రోడ్డు, :: విజయవాడ-2

★

మా వద్ద మా స్వంత గానుగలపై తయారు కాబడిన 100% గ్యారంటీ కొబ్బరినూనె, నువ్వులనూనె, పప్పునూనె తెలగపిండి, కొబ్బరిపిండి, నూపప్పు, వగైరా సరుకులు దొరుకును.

తోటనుంచి వస్తున్న గోపాలరావు దగ్గ
రకు వడివడిగా నడిచొస్తూ వచ్చాడు సీరిగాడు.

"....బాబిగోరండి బాబుగారూ తమరి
డబ్బు" రహస్యంగా అటూఇటూ చూసి పంచరూపాయల నోటు తీసి ఇచ్చాడు.

"..ఎందుకూ ?" విస్మయంగా అడిగాడు గోపాలరావు.

"... ఆరోజు తమరు . చెప్పినట్లు... మాట వినుకోలేకపోయాను.."

"ఏం చెప్పాను?" అలాటి సన్ని వేశం ఎదురైతే ఎలాఎదుర్కోవాలన్నది ముందే ఆలోచించి పెట్టుకున్నాడు గోపాలరావు..

సీరిగాడు ఆశ్చర్యంగా చూశాడు.. "తమరికి నిజంగా గుర్తులేదా దొరా వెంకటాద్రిబాబును.. పాము సొదిరి. మింగించమని... ఆరోజు చిట్టడివిలో .."

"అట్లా చెప్పానా!" కుతూహలం గోపాలరావు కన్పకేనట్లు చూశాడు..

"...చెప్పేవంటూనే సీరిగా ఆరోజు చిట్టడివిలో పెద్దాకు కొట్టానో ఏమో ....పిచ్చివాడిలా అడివంతా తిరిగాను.. దోవ తెలుసుకోలేకపోయాను. ఇంట్లో కూడా పిచ్చిమాటలు మాట్లాడానట.." తర్వాత మా అమ్మ నాకు చెప్పారు...! ఛీ....ఛీ....వెంకటాద్రిని చంపమన్నాను' ఎంత తప్పు!"

సీరిగాడికి నిజంగా మతిపోయినట్టుంది.

"తమరి మాటలు నిజమేనండి.. పాముకొండలాను .... అదృష్టంకొద్దీ .... అది పొదలో దూకింది.. వెంకటాద్రి బాబు దాన్ని దాటుకొనే వెళ్ళిపోయారు ఆరాత్రి...మర్నాడు ఉదయం మళ్ళీ పట్టుకొద్దామని వెళ్ళాను..ఎక్కడికిపోయిందో! ఆ బాబుగారే కొట్టేశారట!"

"మంచిపనే జరిగిందిలే సీరిగా! నేరాడు కొట్టాను. మరెక్కడా అది లేదు....ఆ వంచాతిరిగివ్వటం ఎందుకూ! నా లెక్క మాటలవలకాదూ ఆ పాము తాతపోయిందిలేకుంటే అమ్ముకునేవాడి విగా! పుండకో. ఆ పాము ఖరీదు నేనిచ్చానుకో...."

హుషారుగా ఇంటికేసి నడిచాడు గోపాలరావు...మృత్యువుబ్యాయముగురించి ఆలోచించాలన్నా ఏవగింపుగా వుంది అతగాడికిప్పుడు. ★


జయశ్రీ తెలుగు మాసపత్రిక పాఠకులకు
మా శుభాకాంక్షలు

ఎల్లప్పుడూ ఆరోగ్యవంతులుగాను,
ఉత్సాహవంతులుగాను ఉండుటకై

సిరిటోన్

విటమిన్లు, మాల్టు, కోకో, పాలతో తయారు కాబడిన
రుచికరమైన ఆహార పానీయమునే వాడండి.

ఉత్పత్తిదార్లు :
సౌత్ ఇండియా రీసెర్చి ఇన్‌స్టిట్యూట్ (ప్రై) లిమిటెడ్
విజయవాడ - 7